

గాజుకిటికీమీద ముదురు నారింజలో లేత పసుపు కలిపిన సాయంత్రపు చిక్కదనం, చక్కదనం. మళ్ళీ కొత్తగా సూర్యాస్తమయాన్ని చిత్రించాలన్న తపన. అనాది నుంచీ అన్ని ఉదయాలూ, సాయంత్రాలూ అందమైనవే. త్వరగా ఇంటికి వెళ్ళగలిగితే!

"కూర్చో రావులమ్మా! ఎట్లావుంది ఒంట్లో? పిల్లాడు బాగున్నాడా?"

"నా ఒంట్లోనే బాగులేదండి! ఒకటే తలకాయ నొప్పి! అప్పుడప్పుడు కడుపులో తిప్పినట్టుంటదండి."

"పనికెళ్తున్నావా?"

"ఎల్తున్నానండీ!"

"వెళ్ళొద్దనీ, బిడ్డనుకన్న తర్వాతవారం రోజులైనా సరైన విశ్రాంతి అవసరమనీ చెప్పానా లేదా? ఇలాగైతే ఎలా?"

"పనిలోకి ఎల్లకపోతే గింజలెట్ట బాబు తిండికి?"

"సర్లే ఇదుగో ఈ ఇంజక్షన్ చేయించుకో బయట!" నీకు విశ్రాంతి నివ్వడానికి తిండిగింజలు మటుకు నేనివ్వలేను. ఒక అయిదు రూపాయలిస్తే.... ఇస్తే మాత్రం నువ్వు రేపు పనికి వెళ్ళకుండా ఆగుతావా? రోజూ పనిచేసే లక్షణం, పని చేయాలన్న భావం నీ రక్తంలోకి ఇంకిపోయింది. నీ శరీరం అభ్యంతరం తెలిపినా దాన్ని నువ్వు లక్ష్యపెట్టవు. పో.పో.

ఎర్రటి సంజె.... సంజె పెదవుల
ఎరుపు కడలి అంచున విరిగి
సంజె పరికిణి చెరగు ఎదలో లోతున
మెరిసి
బాతు రెక్కల నీడ బరువుగా సోకింది
ఏటికొంగల నిదుర ఎర్రగా పాకింది

కవితాసతి నుదుట నిత్య రస గంగాధర తిలకంలా వెలిగిపోతున్న సంజె. మండిపోతున్నట్లుండి రంగుల కలయిక మీద కడలి పొంగులా ఉధృతమవుతున్న వ్యామోహం, రసోద్రేకం. ఎర్రటిఎరుపు రాగ రంజిత సుమధుర బింబాధరాలపైని మెరుపు.

# బొమ్మా బొరుసూ

## చెందూ

శరీర శాస్త్రం చదువుకున్న డాక్టరూ, శరీరాన్ని సౌందర్య దృష్టితో చూసే ఆర్టిస్టూ, యిద్దరూ వొకరే అయితే ఆ మనిషి జీవితం యెలా వుంటుంది? వృత్తి ప్రవృత్తులలో, యేది బొమ్మ? యేది బొరుసు?

"ఉఁ(... కూర్చో! త్వరగా కూర్చో" ఎవాటమీ హాల్లోంచి చప్పుడు ముసుగేసుకుని తప్పించుకు వచ్చిన స్కెలెటన్- "త్వరగా! నీ వెనక ఇంకా బోలెడు మందున్నారు."

"పేరేమిటి?"

"సుబ్బయ్య. దుండిగల సుబ్బయ్యండి"

"ఊఁ.... ఏమిటి నీ జబ్బు సుబ్బయ్యా!"

"కడుపు మంటగా ఉంది బాబూ విన్నటినుంచి"

ఎవర్ని చూసి? "ఊఁ.... గాలిపీలువు! గట్టిగా!" గాలి గట్టిగా పీలిస్తే ఎవరో తంతారన్నట్లు భయపడుతున్నావే! "ఊఁ. వదులు! మళ్ళీ పీల్చు! వదులు!"

ఇదుగో ఈ బిళ్ళలు రాసేస్తున్నాను. బయట నర్సుకు చూపించు ఇస్తా... ...కొకటేసుకో అన్నం తిన్నాక. మరేం ఫర్వాలేదు. తగ్గిపోతుందిలే. కారం తగ్గించు కూరల్లో," నీ మొహం కూరలెక్కడివిలే! నేను మాత్రం ఏం చేయగలనింతకన్నా, చెప్పు నువ్వే!

డింగ్‌గ్గ్గ్!

ఎవరదీ! జయరావు! ఎముకల్లేని మనిషి! ఒళ్ళంతా కొవ్వెక్కిన మనిషి! గుండె జబ్బులూ, రక్తపుపోటూ రాక చస్తాయా?

"నమస్కారం డాక్టరుగారూ!"

"నమస్కారమండీ! కూర్చోండి!". త్వరగా! అవతల నాకింకా.... నీ వేలిన వున్న ఉంగరం.... కొత్తది కనపడింది లేవయ్యా! ఇంక దాన్ని నా కళ్ళబడేట్లు చేయాలని ప్రయత్నించకు. అడిగేస్తున్నాగా "డైమండ్ రింగేనా! కొత్తది ...యించారిల్లా పుంచు.

"అవునండీ! మొన్న బొంబాయెళ్ళినప్పుడు తెచ్చాను. పది వేలయింది."

అయితే మాత్రం నీకేంలే జయరావ్?

"అప్పుడు ప్రిస్క్రైబ్ చేసిన మందులన్నీ అయిపోయాయా?"

"మొన్నే అయిపోయాయండి?"

"ఏదీ గాలి పీల్చి వదలండి. మళ్ళీ.... రైట్" ఈ స్లిప్ తీసుకెళ్ళి బైట నర్సుకు చూపించండి. బ్లడ్ టెస్టూ, యూరిన్ టెస్టూ చేస్తారు. మీరు యెల్లుండి వస్తే రిపోర్ట్సు చూసి కొత్తటానిక్కులూ, టాబ్లెట్సూ వ్రాసిస్తాను. ఆ టెస్ట్‌ల ఫీజులు అక్కడే యిచ్చేయండి!"

"ఓకే డాక్టర్‌గారూ! అన్నట్లు మరిచేపోయాను. మా ఫ్రండొకాయన భార్యకు వంట్లో బాగా లేదంటుంటే మీపేరు చెప్పాను. కుర్ర డాక్టరయినా తెలివైనవాడని, మంచి పేరుందనీ. ఆయనొస్తే బాగా చూసుకోవాలి మీరు."

"ఓ! తప్పకుండా! అది మా బాధ్యత! మీరు ప్రత్యేకంగా చెప్పాలా!" "మీలాంటి రిచ్ పేషెంట్సే ఈ హాస్పిటల్ పోషకులు జయరావ్! లేకపోతే ఈ పూర్ ప్రీచర్స్‌కి ఉచితంగా వైద్యమూ, వీలైన మందులూ దొరకవు!

"వస్తానింక."

డింగ్‌గ్గ్గ్!

వెచ్చటి చిక్కటి రక్తంలోని ఎరుపు.. ఎర్ర రక్తకణాల మూలంగా.... మళ్ళీ మనిషిని.... శవాన్ని కోసి చూసిన ప్రతి లోపలి భాగమూ.. అసహ్యంగా.. ఎర్రటి కండరాలూ - నిన్న కాక మొన్న చూసినట్లు.. మొదటి ముద్ర.. మొన్నే చేసిన ఎపెండిసైటిస్ ఆపరేషన్‌లో కడుపులో ఎరుపూ.. ఎన్ని ఆపరేషన్‌లు.. మనుషుల్ని కోసి, సరిచేసి కుట్టి.. ఎట్లా భరిస్తున్నావురా డాక్టరూ ఈ ఎరుపూ? వికృతమైన, బాధాకరమైన కురుపుల్ని కోసిన ఎరుపూ?

ఉహ్హూ.... డింగ్‌గ్గ్గ్‌గ్గ్....

"హలో డాక్టర్?"

"హలో! రండి కూర్చోండి శకుంతల గారూ! ఈ అమ్మాయి...."

"మా అమ్మాయే! రాధిక! ఫైనల్ బి. ఎస్సి."

"హలో!" "హలో!"

"ఊఁ ఏమిటి మీ కంప్లెయింట్సు?"

"ఒళ్ళంతా నీరసం! నడుం నెప్పులు, కీళ్ళ నెప్పులు, కళ్ళు తిరగడం, కళ్ళు మండడం, ఒకటేమిటి డాక్టరుగారూ! అన్నీ!"

మీక్కావలసింది మీ యింట్లో మీ అలమారలో వున్న టానిక్కు. టాబ్లెట్సూ నలుగురూ చూసి మీమీద పడేజాలి శకుంతలగారూ! మీరేదో మహా కష్టంతో బతుకుతున్నారని నలుగురూ అనుకోవాలి. మీ షోకేసులో పెట్టుకు వేందుకు

వాలా "మందులు వ్రాశాను శకుంతల గారూ! వీటికీ తగ్గకపోతే మళ్ళీరండి."

"ఏమోనండి బాబు! ఈ రోగాలతో యెట్లా బతకడమో! మా అమ్మాయి కేమో దగ్గు, గొంతునొప్పి! దానిక్కూడా యేమన్నా రాయండి!"

"ఏదీ మీ నోరు తెరవండి! ఇరికా కొంచెం....ఆఁ...." నీ కళ్ళు చాలా అందమైన వమ్మాయీ, నే గమనించనే లేదూ? యుగాల తరబడి నీ కళ్ళ లోకి చూస్తూ బతకాలనిపిస్తుంది నీ మొహాన్ని గమనిస్తే. కాని నేను చూడు నిన్ను కేవలం ఒక భాగం చెడిపోయిన యంత్రంలా భావించి రిపేరు చేయవలసిన బాధ్యత తలపై నున్న సాంకేతిక నిపుణుడిలాంటి వైద్యుడ్ని. నిన్ను సౌందర్య దృష్టితో కూడా గమనించని పరిశుద్ధమైన మనసు కలిగి వుండవలసినవాణ్ణి. నీ కంట్లో రెటీనా లాంటి భాగాలే కనిపించాలి నాకు.

"మీ పెయింటింగ్సు చూశానండీ! చాలా బాగున్నాయి!"

"ఓహో! ఆర్ట్ ఎగ్జిబిషన్ కెళ్ళారా! ఏదినచ్చింది మీ కన్నిట్లోకీ?"

"ది షాడో ఆఫ్ డెత్! భలేభయమేసిందండీ నా కయితే!"

"అహ్హహ్హ! భయమేమిటండీ! ఇవిగో ఇవి మీ మందులు! దాని మీదే వ్రాశాను ఎట్లా వాడాలో!"

"వస్తామండీ డాక్టరుగారూ!"

"సీ యూ."

అహ్హహ్హ భయమేమిటండీ! అనుక్షణమూ మృత్యుఛాయల్లో బతికే రోగుల్ని కళ్ళారా చూసే అలవాటా మరేమన్నానా? మృత్యువు సాచిన హస్తానికి అనేక నిర్భాగ్య జీవుల్ని మా అంతట మేమే అందించామా! ఇంకా భయమేమిటండీ! సృష్టి, స్థితి, లయకారకుడికి అవతారాలం మేము. ఇదుగో ఈ హాస్పిటల్లోనే సృష్టికీ, తిరిగి బతకడానికీ, మా ప్రయత్నాలు మేం చేస్తుంటాం. భయమేమిటి చెప్పండీ! చావుని గురించి భయ

థాంక్యూ! ఇక్కడి కొస్తావా? వాచ్మెన్ అయితే!"

చీకటి వెలుగులు మిక్స్ అయిపోతున్నాయి. తెలుపు నలుపులు. టక్‌మన్న స్విచ్ చప్పుడుకు నరాలగుండా ఆసందంలా తీగలగుండా విద్యుత్ పాకి బల్బ్ వెలిగింది.

"నర్స్!" "యస్ డాక్టర్!"

"ఇంకా ఎంత మందున్నారు?"

"నలుగురు!" "త్వరత్వరగా పంపు."

"అలాగే డాక్టర్!"

నో అయామ్ యాన్ ఆర్టిస్ట్! ఒక ప్రథమ బహుమతినీ, అనేక ప్రశంసలనూ అందుకున్న కళాకారుణ్ణి. ఈ మురికి మనుషులమధ్య, ఈ రకరకాల రోగాలూ, జబ్బులూ, ఆపరేషన్లూ వాటి మధ్య అయిష్టాన్నీ. అసహాయాన్నీ మనసులోపెట్టుకు తిరిగే డాక్టర్ని చస్తే కాను.

"డాటరు బాబూ!"

"ఊఁ.... ఊఁ కూర్చో! ఏమిటీ నీ జబ్బు!"

......................

ట్రింగ్గ్గ్గ్గ్

......................

ట్రింగ్గ్గ్గ్

......................

ట్రింగ్గ్గ్

......................

భగవంతుడా! ఇవాల్టికి నా బాధ్యత ముగిసింది. ఇక నాకోసం నేను బ్రతికే బ్రతుకు. నమస్కారం నాన్నగారూ! నీకేం హాయిగా ఫొటో వైపోయావు! ఈ హాస్పిటల్లో నేనెట్లా ప్రజాసేవ చేస్తున్నానో చూస్తున్నావా ఫొటోలోంచి! నువ్వు ఉదారమైన ప్రజాసేవకుడివి. ఆస్తిని అంతా బీద ప్రజానీకానికే ఖర్చు చేశావు. నిజమే! బాగుంది! నన్నిట్లాఎందుకు డాక్టరు కోర్సు చదివించాలి? ఎప్పుడో అమ్మ సరయిన వైద్య సదుపాయంలేక మరణించిందనీ, డాక్టరునై నేనూ పేద ప్రజలకు సహాయపడతాననీ నన్ను డాక్టరీ చదివించాలన్న సంకల్పం ఫీల్లో కలగడం సమంజసమే

టంత దుర్మార్గుణ్ణికాను. కాని నా సౌందర్య పిపాస, కళానురక్తి అనుక్షణమూ ఎట్లా హతమార్చబడుతున్నాయో గ్రహించగలుగుతున్నావా తండ్రీ! కేవలం మీ మాట జవదాటలేని బలహీనత ఫలితం ఇది. నిద్రపట్టని రాత్రుళ్ళనిండా ఎన్ని భయంకరమైన కలలు ఆ చదువుకునే రోజుల్లో! అయినా నీ పట్టుదల, పంతం.

"హలో డాక్టరుగారూ! ఏమిటిట్లా కూర్చున్నారింకా ఫొటోలు చూస్తూ! రండి! పదండి! మీకు పార్టీ ఇద్దామనుకుంటున్నాను."

"పార్టీ ఇవ్వవలసింది నేను కాదు?"

"ఉహుఁ.... నేను. నా ఉడ్ బీకి లభించిన గౌరవానికి."

"కబుర్లు మాత్రం చెప్తావ్! పద! నర్స్! నేవెళ్తున్నాను. పేషంట్సును కనిపెట్టి చూస్తుండు."

"అలాగే డాక్టర్!"

ఆర్టిస్ట్...."అరే అదేమిటీ ఆ చెట్ల చాటున ఎర్రగా?"

"అహ్హహ్హహ్హ! చెప్పు చూద్దాం!"

"ఓ! చందమామ! పౌర్ణమి కదూ యివాళ!"

"అహ్హహ్హహ్హ."

మెరుస్తున్న పలువరస నక్షత్రాల్లా, మల్లెమొగ్గల వరుసలా అందంగా.

నీ మొహం. అవి కేవలం ఆహారం నమిలి మింగడానికి వుపయోగపడే దంతాలు. కాకపోతే పరిశుభ్రంగా, ఆరోగ్యంగా వున్నాయంతే. మెరుస్తున్న ఎనామిల్.

బూట్!

"కారెక్కు? వెళ్దాం త్వరగా!"

"కారెందుకు తెస్తావు కావేరీ! రేపు నాతోపాటు బ్రతకవలసొచ్చినప్పుడు ఈ కారూ ఉండదు, నీకు చేతినిండా డబ్బూ ఉండదు మరి!"

"సరేలే పెద్ద దేశద్రోహం చేసినట్టు మాట్లాడతావే! కారూ, డబ్బూ మానాన్న గారిస్తారు. నాకు కావలసిందిక నువ్వే!"

ఫోను మోగగానే జనరల్ హాస్పిటల్ డ్యూటీనర్సు ఫోను ఎత్తి, అలవాటుగా "జనరల్ హాస్పిటల్" అని అంది. అవతల నుంచి ఒక ఆడగొంతుక "జనరల్ హాస్పిటల్ నెంబర్ 694005 నేనా" అని అడిగింది. అవునని సమాధానం రాగానే ఫోను పెట్టేసింది. మరో ఐదు నిముషాల తర్వాత ఫోను మోగింది. మళ్ళీ అదే ఆడ గొంతుక, మళ్ళా అవే ప్రశ్నలు. ఇల్లా మరో రెండుసార్లు జరిగేటప్పటికి నర్సు ఈసారి కోపంగా ఇంతకీ మీకు పనేమిటి అని అడిగింది. దానికి సమాధానంగా "ఏమీలేదు, ఈ నెంబరు మా ఆయన కోటుజేబులో దొరికితేనూ" అని అంది అవతలనుంచి.

(హాస్యం వైదేశికం)

— కె. వేణుగోపాల్

అన్నట్టు వెన్నెలెక్కడ? ప్చ్? బ్రతకనివ్వరు! గొంతు పిసికి ఊరిబయట పడేశారు! ఎందుకు కనిపెట్టాలి ఎడిసన్ నువ్వీ బల్బుల్ని! వెన్నెలంటే.... మాత్రమేమిటిలే? సూర్యుడికాంతి చంద్రుడిపైబడి పరావర్తనం చెంది.... ఛీ శాస్త్రమా! నా మెదడును వదిలి పారిపో! నన్ను నా అజ్ఞానంలోనే, ఆ అజ్ఞానంలో ఉద్భవించే ఆనందంలోనే ఉండిపోనివ్వు.

ద్వారానికి తారా మణిహారం
హారతి వెన్నెల కర్పూరం

శబ్దాలు తరంగాలు తరంగాలుగా ప్రయాణించి చెవినిసోకుతున్నాయి. గాలిలో శబ్దం వేగం ఎంత? మూడొందల ముప్పై మీటర్లు సెకనుకు. యానకాన్ని బట్టి మారే శబ్దవేగం.. ప్చ్....

"ఘుంయ్యేయ్"ఢ్రూఫేక్లో ఢ్రూర్ర్ర్ మండిన డీసెల్ కంపూ. కర్ణభేరిని బ్రద్దలుచేసే సంకీర్ణధ్వనీ భగ్నమయిన ప్రశాంతతా ఆ అసంపూర్తి చిత్రాన్ని పూర్తి చేయాలీ రాత్రయినా. పేరేమిటి

కడిన ఓ దురదృష్టవంతుడైన దీర్ఘకాలిక రోగిని నమ్మల్ని ఓడించి మృత్యువు కబళించినప్పుడు కలచిన గుండెల్లోని ఆవేదనా కలం ఆ షాడో ఆఫ్ ది డెత్. ఆ ఆర్టిస్టు వెధవ ఉన్నాడే....దారిద్ర్యంలోనూ, అనారోగ్యంలోనూ, మృత్యువులోనూ సౌందర్యాన్ని దర్శిస్తాడే ఆ వెధవ....బొమ్మలు గీయడం కాక వేరేమీ పని లేదనుకునే ఆ దౌర్భాగ్యుడు....తన స్వార్థాన్నీ, సుఖాన్నీ చూసుకునే ఆ దుర్మార్గుడిని మానవత్వమూ జాలీ కలిగిన వైద్యుడిగా నేనెంతయినా అసహ్యించుకుంటాను. ముఖ్యంగా స్త్రీకి నగ్నంగా ఉన్న స్త్రీకి ఆపరేషన్ చేసే టప్పుడు.

ట్రింగ్‌గ్‌గ్....ట్రింగ్‌గ్‌గ్...ట్రింగ్‌గ్‌గ్...

"హలో ! ఎవరూ? కావేరీ ! ఊఁ....

ఏమిటీ విశేషం?.... ఊఁ.... కంగ్రాచ్యులేషన్స్ !ఎందుకూ ?ప్రైజా ! ఫస్ట్‌ప్రైజా ఆఁ....షాడో ఆఫ్‌ది డెత్‌కేనా ?.... ఆఁ

గానీ మై ఫాదర్.... నా విషయం ఎందుకు ఆలోచించలేదు నువ్వు ? నీకెదురు పలకలేని నిస్సహాయుణ్ని, అశక్తుణ్ని, విపరీతంగా రక్తం కారితే భయపడి పడిపోయే వాణ్ని అయిన నన్ను.... నా కోరికలనూ, ఆశలనూ పట్టించుకోకుండా.... నా అభిమతానికి వ్యతిరేకంగా.... నా సున్నితమైన హృదయం మొద్దుబారడానికి ముందు ఎంత యాతనపడిందో గ్రహించగలవా? ఈ హాస్పిటల్ స్టార్టు చేయించావు. చట్టంలో అటూ, ఇటూ బెసగకుండా బిగించేశావు. ధర్మాసుపత్రిలో ఇచ్చే రంగునీళ్ళతో రోగాలు నయమవక సతమతమయ్యే ఈ జీవచ్ఛవాల్లాంటి దరిద్ర నారాయణుల్ని ఇప్పుడెట్లా వదిలేయను ? నీ రక్తమే నాలో పారుతోంది నాన్నా ! ఈ దౌర్భాగ్యుల్ని దుర్భరమైన జబ్బుల పాలిట, సరియైన వైద్య సదుపాయంలేని ప్రభుత్వాసుపత్రుల పాలిట డబ్బులు పీల్చే జలగల్లాంటి డాక్టర్ల పాలిట పడవేసే




సువ్వనుకున్నంత సుఖపడవేమో కావేరీ నాతో.

"మీ నాన్నగారిచ్చే...."

"ష్ ! ఇక మాట్లాడకూడదు నువ్వు!"

టప్ ! డ్‌ర్‌డ్‌ర్‌ర్‌ర్‌ర్

"ఇక్కడాపెయ్ ! నడిచిపోతాను !"

"మీ ఇష్టం ! ఇదుగో డాక్టరుగారూ ! మాట !"

"ఏంమాట ?" పెదవుల్ని ఉక్కిరిబిక్కిరి చేసిన పెదవులు చుట్టుకున్న పాముల్లాంటి చేతులు, పొంగే ఉద్రేక రసార్ణవం. మెత్తటి పెదవులు ! వేడెక్కిన నిట్టూర్పులు. మమ్మేలియన్ గ్లాండ్స్.... క్షీరగ్రంథులు.... స్పాంజిలాంటి కణజాలంతో కూడుకున్న మెత్తటి కండరాలు.... చప్పున చల్లారిన ఆవేశం... దేవుడా ?

టప్ ! "గుడ్‌నైట్ !"

"గుడ్‌నైట్ !"

నిన్ను చంపేయాలి డాక్టరూ ! నీకు శరీర శాస్త్రమంతా తెలుసును. సామాన్య జ్ఞానమే లేదు నీకు. నిన్నా హాస్పిటల్ రూమ్‌లోనే సమాధి చేయాలి ! విషయాల మూలాలూ, తత్వాలూ నీకెందుకూ ? అనుభవించటం చాతకాక ! మనుషుల్ని చూస్తే ఎక్స్-రే తీసి వాళ్ళ అస్థిపంజరాలు కళ్ళబడేట్లు చేయాలా ? కావేరిని చూస్తే ఎనాటమీ అంతా శరీరంలోని అన్ని భాగాలూ విడదీసి వాటి అసలు రూపాలూ, పేర్లూ గుర్తుకు తేవాలా అసహ్యంగా ? మెత్తటి నునుపైన చర్మపు సౌందర్యానికి ఆనందించక అది ఒట్టి జీవకణాల సముదాయమన్న విషయం గుర్తుకుతెచ్చి, వాటి నిర్మాణమూ ప్రాముఖ్యమూ పేటిగురించి ఆలోచింపజేస్తావా? నిన్ను నాశనం చేయాలి ! నిన్నూ, నీ శాస్త్ర విజ్ఞానాన్నీ... స్త్రీ సైతం నీకు అనేక జీవకణాల సముదాయంగా, ఒక సిస్టంగా తప్ప స్పందనా, సౌందర్య కాంక్ష రగిలేచ్చే నీలో ప్రాణాన్ని కదిల్చే నీ జాతికి చెందిన ప్రాణి అన్న వాస్తవం నీకు తట్టదా ! రాస్కెల్....

దారులనిండా దీపాల తోరణాలు !

పెట్టాలీ.... స్త్రీ.... అపునుస్త్రీ ఆశ్రమస్త్రీ.. పనడుగుల్లోనా అసంపూర్తి చిత్రం.

నా చిన్ని ప్రపంచం. ఆహా రంగుల మయమీ లోకం ! రసమయలోకం. జాలిగా చూస్తున్న సగం స్త్రీ చిత్రం, వెలిగిన బల్బు వెలుతురులో, స్విచ్ ఆన్ చేస్తే గ్రామఫోన్లో ఆనంద శంకర్ మ్యూజిక్ సితా, గిటార్ కలిసి కలిసిపోతున్న రంగులు! జాతి కుల మత భాషావివక్షణ లేకుండా సాక్షాత్కరిస్తున్న కాంతి వైభవం కాంతి తరంగాలయితేనేం ? కణాలయితేనేం ? ఫ్రీక్వెన్సీ ఎంతయితేనేం ? కాంతి వల్లనే రంగులు జనిస్తేనేం? ఆవిష్కరించబడుతున్న నూతన వర్ణార్ణవం ! గది నిండిపోతున్న శబ్దాల తరంగాలు పూర్తిగా రూపుదిద్దుకున్న స్త్రీ. కావేరి పెదవులూ, రాధిక కళ్ళూ, అణువు అణువునా తొంగి చూస్తున్న సౌందర్యమూ, తృప్తిచెందిన చిత్రకారుడు దాహంతీరని కళాకారుడు మరో నూతన చిత్రావిర్భావానికి నాందిగా అవుట్‌లైన్స్ గీస్తాడు. సంజె రంగుల నెంచుకుంటున్న కళాకారుడి మేధ.

ట్రింగ్‌గ్‌గ్....ట్రింగ్‌గ్‌గ్‌గ్

"హలో! నర్స్! ఏమిటీ! సీరియస్సా! ఇప్పుడే వస్తున్నా!"

నా ఆనందాన్ని ధ్వంసం చేస్తావు కదరా డాక్టరూ ! ఈ ఒంటరి బ్రతుక్కి రంగులు వేసుకునే ఈ కాస్త కాలమూ దక్కనివ్వవా ఏం ? ఎందుకట్లా జాలిగా చూస్తావు స్త్రీ ! "నన్ను గని యేరు జాలి చెందంగవలదు !" నాక్కోపమొస్తుంది. వొస్తేనా నేను ఆర్టిస్టును కాను డాక్టర్నును. నీలో నీ అస్థిపంజరాన్ని, ఎక్స్‌రేతీస్తే కనిపిస్తుందే అట్లా చిత్రిస్తా తేలిక తెలుపులో. ఎంత వికృతంగా వుంటుందో ఆలోచించుకో నువ్వే ! నే వస్తా ! అపతల మరణంతో వొంటరిగా పోరాడుతూ నా సహాయంకోసం యెదురుచూస్తూ వున్నాడు నాతోటి ప్రాణి.

చావు పుట్టుకల పొలిమేరలలో ఆవులించేనొక చితాగ్నిగుండం!